
# అడల్ట్స్ ఓన్లీ కథ



# స్త్రీ సూక్తం

చైత్రమాసం.

ఒకపక్క చిరుఎండ మండిస్తూన్నా మరోపక్క మరుమల్లెల గుబాళింపులూ, మంచి గంధపు సువాసనలూ మనసుని తాకి ఆహ్లాద పరిచే కాలం.

నీలాంబరికి పెళ్ళి కుదిరింది.

అప్పుడే విచ్చుకున్న కలువపూలంత సుకుమారంగా, చూడ్డానికి శరత్కాలపు వెన్నెలలా ఆహ్లాదంగా వుండే నీలాంబరిని చేసుకోబోయే అదృష్టవంతుడిని చూడాలని ఊరు ఊరంతా ఎదురుచూస్తోంది.

నీలాంబరి ఇంట్లో పెళ్ళిసందడి మొదలయింది.

''నీ ఒంటికి రుద్దితే వెన్నపూసనుపెక్కుతుందేమో కానీ నీకేం కాదే పిల్లా..'' నీలాంబరికి వెన్నపూసి నలుగు పెడుతూ అంది ఆమె మేనత్త విశాలాక్షి.

నీలాంబరికి సిగ్గు ముంచుకొచ్చింది.

తనని ఒంటరిగా స్నానం చేయనీయకుండా నలుగుపెట్టే వంకతో స్నానాల గదిలోకి దూరడమే కాకుండా పైగా ఈ కామెంట్సొకటి.

''ఛీ పో అత్తయ్యా'' అంది సిగ్గుపడుతూ.


''ఇప్పుడిలాగే అంటావమ్మా.. రేప్పొద్దున్న మీ ఆయన చేతులు నీ ఒంటిమీద నిలవకుండా జారిపోతుంటే అప్పుడు బాధపడతావు ఎందుకింత సుకుమారంగా వున్నానా అని..''

''నిన్ను కదిలించడం నాదే పాపం... అయినా నాకు తెలియక అడుగుతాను. నా పెళ్ళి కుదరగానే మనింట్లో ఆడవాళ్ళంతా ఇలా కవయిత్రులైపోయి శృంగార నైషధాలు వల్లిస్తున్నారేంటి?'' కొంచెం విసుగూ కొంచెం ఆశ్చర్యం ధ్వనిస్తూన్న స్వరంతో అడిగింది నీలాంబరి.

విశాలాక్షి నవ్వింది.

''మా పిల్లకి మేం చెప్పుకోకపోతే ఎవరు చెబుతారు? అందుకే పెళ్ళికాబోతున్న నీకు మొగుడి దగ్గరెలా మసలుకోవాలో ఇలా సరసాల పేరుతోనో, వేళాకోళాల వంకతోనో అన్యాపదేశంగా చెబుతూ వుంటాం'' విశ్వ రహస్యాన్ని విప్పి చెబుతున్నట్లుగా చెప్పిందామె.

క్షణకాలం నీలాంబరి ఏమీ మాట్లాడలేకపోయింది.



ఎ. మురళీకృష్ణ

''అయినా అత్తయ్యా...నాకు నా మొగుడి దగ్గరెలా మసులుకోవాలో బామ్మ ఎప్పుడో చెప్పింది'' ముందుకు వంగి పాదాలు రుద్దుకుంటూ అంది నీలాంబరి.

''బామ్మ చెప్పిందా? ఏమని?'' ఆశ్చర్యంగా అడిగింది విశాలాక్షి.

''అవన్నీ వేదాల్లో ఎపుడో చెప్పారుట. కార్యేషు దాసీ, కరణేషు మంత్రీ, భోజ్యేషు మాతా, శయనేషు రంభా, క్షమయా ధరిత్రీ...అని!'' గడగడా పాఠం అప్పచెప్పినట్లు చెప్పింది నీలాంబరి.

ఆమె మాటలు విన్న విశాలాక్షి గాఢంగా నిట్టూర్చింది.

''బాగానే వుంది నీ పైత్యం. అసలు మా అమ్మననాలి. మమ్మల్ని తగలేసింది చాలక ఆ బూజుపట్టిన భావాలు నీమీద రుద్ది నిన్ను కూడా పాడు చేయాలని చూస్తుందా?'' అంటూ గిన్నెడు నీళ్ళు తీసుకుని నీలాంబరి నెత్తిమీద గుమ్మరించింది.

అలా అనడమే కాదు. ఆమె నిజంగానే అందరిలోనూ తల్లిమీద విరుచుకు పడింది.

''నీలాంబరి నీ మాట వింటుంది కదాని దానికి పాత చింతకాయ పచ్చడిలాంటి నీ భావాలని నూరి పోస్తావా? ఆడా మగా సమానంగా వుంటున్న ఈరోజుల్లో పెళ్ళి కావాల్సిన పిల్లకి చెప్పాల్సిన మాటలేనా అవి? నీలాంబరి కూడా అతనితో సమానంగా చదువుకుందన్న విషయం మర్చిపోయి అర్థం పర్థంలేని మాటలన్నీ చెప్పి దాన్ని పాడు చేస్తున్నావు'' అంటూ గొడవ పెట్టుకుంది.

విశాలాక్షి మాటలకి బామ్మ మెల్లగా నవ్వింది.

''అవన్నీ అర్థం పర్థం లేని మాటలే అయితే...రేపింత వైభవంగా దాని పెళ్ళి చేయడానికి మీరంతా ఎందుకు తరలి వచ్చారు? ఆ పెళ్ళి తంతులో చెప్పేవన్నీ ఇలాంటి అర్థం పర్థం లేని మంత్రాలే..దాన్ని నేరుగా శోభనం గదిలోకే పంపండి'' అంది నవ్వుతూనే.

''ఇలాంటి మాటల వల్ల పెళ్ళి తంతు వల్ల, అతడు తనవాడన్న నమ్మకం, ఏ పూర్వజన్మ బంధమో దైవికంగా తమని కలిపిందన్న భావం బలపడుతుంది. రేప్పొద్దున్న భార్యాభర్తల మధ్య ఏమైనా పొరపొచ్చాలు వస్తే, ఆవేశం తగ్గించుకునీ ఆలోచించుకోవడానికా నమ్మకం దోహదం చేస్తుంది. అంతమాత్రం చేత అదేమీ అతడికి లోకువైపోదు'' తన గదిలోకి వెళ్ళిపోతూ నెమ్మదిగా అందామె.

కిటికీ చాటునుంచి ఇదంతా గమనిస్తున్న నీలాంబరి ఆరాధనగా చూసిందామె వంక.

బామ్మ చెప్పినా... అత్తయ్య చెప్పినా.. అందరూ తమ మధ్య బంధం కలకాలం నిలవాలన్న కోరికతోనే వాళ్ళకు తోచింది చెబుతున్నారు.

అయితే...పురాణాలూ వేదాల దగ్గర్నుంచీ, తల్లిదండ్రులూ స్నేహితుల వరకూ అందరూ భార్యలు భర్తలతో ఎలా వుండాలో చెబుతూ వుంటారు కానీ...భర్తలు భార్యలతో ఎలా మసలుకోవాలో చెప్పరెందుకని?

ఈ సందేహం నీలాంబరికి రాలేదు.

ఆమెని పెళ్ళి చేసుకోబోతున్న రామకృష్ణకి వచ్చింది.

★ ★ ★

''నాకెందుకో భయంగా వుందిరా'' అన్నాడు రామకృష్ణ తన ఫ్రెండ్ సుమంత్‌తో.

''పెళ్ళి కుదిరితే సంతోషించాల్సింది పోయి భయపడతావెందుకు?'' నవ్వుతూ అన్నాడు సుమంత్.

''ఒడ్డున వున్నావు కనుక నీకు అలాగే వుంటుంది. ఇన్నాళ్ళూ పెళ్ళి చేసుకోమని చెవినిల్లు కట్టుకుని పోరు పెట్టిన మా వాళ్ళంతా పెళ్ళి కుదరగానే నా వంకైనా చూడడం మానేసారు. ఎవరి హడావిడిలో వాళ్ళు పడిపోయారు.''

''ఇప్పుడు వాళ్ళంతా నిన్ను పట్టించుకుని ఏం చెయ్యాలి?'' అన్నాడు సుమంత్.

''పెళ్ళయ్యాక భార్యతో ఎలా నడుచుకోవాలో ఏమిటో చెప్పొద్దూ'' అన్నాడు రామకృష్ణ.

సుమంత్ పకపకా నవ్వాడతని మాటలకి.

''అవన్నీ నూరిపోయడానికి నువ్వేమైనా అమ్మాయివా?''

''ఇది మరీ బావుంది. అమ్మాయిలకే చెప్పాలా? అబ్బాయిలకి పెళ్ళయ్యాక పెళ్ళాం దగ్గర ఎలా ప్రవర్తించాలో పుట్టుకతోనే తెలిసిపోతుందా? మనకి మాత్రం రెండు మూడు పెళ్ళిళ్ళు చేసుకున్న అనుభవం వుందా?'' అన్నాడు రామకృష్ణ.

సుమంత్‌కేం మాట్లాడాలో తెలియలేదు.

''కొత్తగా చిన్న ఉద్యోగంలో చేరితేనే సర్వీస్ రెగ్యులేషన్స్, కోడ్ ఆఫ్ కాండక్ట్ అంటూ చాట భారతాల్లాంటి పుస్తకాలిచ్చి చదవమంటారే...అలాంటిది...జీవితాంతం

## స్లిమ్మవుతున్న నమిత ...!

**తెలుగు నుంచి తమిళ రంగానికి వెళ్లిన నమితకి అక్కడ అవకాశాలు బాగానే వస్తున్నాయి. అయితే కొన్ని చాన్స్‌లు వచ్చినట్టే వచ్చి చేజారిపోతున్నాయి. కారణం- మరేమీ కాదు, ఆమె రోజు రోజుకీ లావు అవుతుండడమేనట. దక్షిణాది ప్రేక్షకులకు బొద్దుగా కనిపిస్తే బానే వుంటుంది. కానీ మరీ లావు అయినా చూడరు కదా! ఈ సంగతిని తొందరగానే గ్రహించిన నమిత ఇప్పుడు స్లిమ్మయ్యేందుకు తన వంతు ప్రయత్నాలు మొదలెట్టిందిట.**



కలిసుండాల్సిన పెళ్ళి, అందునా భర్తగా ఎంతో బాధ్యతాయుతమైన పోస్టు, దీనికెంతమాత్రం గైడ్‌లైన్స్ లేకపోవడం...ఎవరూ చెప్పకపోవడం ఏమీ బాగోలేదు'' అన్నాడు రామకృష్ణ విచారంగా.


''నిజమే...కానీ పెళ్ళి కాని బ్రహ్మచారిని..ఈ విషయాలన్నీ నన్ను అడిగే కంటే ఎవరైనా పెళ్ళైన వాళ్ళనడిగి చూడు..'' అన్నాడు సుమంత్.

* * *

రామకృష్ణ చెప్పినదంతా ఓపిగ్గా విన్న చలపతి 'ఈ కాలం పిల్లలకి తెలివితేటలతోపాటూ వేపకాయంత వెర్రి కూడా వుంటోంది' అనుకున్నాడు.

''ఏమిటి నాన్నా మాట్లాడవు?'' అసహనంగా అన్నాడు రామకృష్ణ.

''ఏమోరా మరి..నేనెప్పుడూ అలా ఆలోచించ లేదు. పెళ్ళయిం ద్దగరనుంచీ ఇవ్వాళ్టిదాకా నా ఇష్టమొచ్చినట్లు నేను ప్రవర్తిస్తూ వచ్చాను. మీ అమ్మే అన్నింటికీ సర్దుకుపోతుంది'' అన్నాడు.



## ఇదోరకం సెంటిమెంట్!

**యువ తార ఛార్మికి తెలుగులో అవకాశాలు బాగానే వస్తున్నాయి. కానీ ఆమె మాత్రం తను అనుకున్నంతగా కెరీర్ లేదని వాపోతోందిట. అందుకనే తనేం చేస్తే కలిసొస్తుందా అని జ్యోతిష్యుల్ని అడిగిందిట. ఆమె పేరు స్పెల్లింగ్‌ని కొద్దిగా మార్చుకుంటే బావుంటుందని వాళ్లు సలహా ఇచ్చారట. ఇప్పుడామె తన పేరుని ఇంగ్లీషులో CHARMY, CHARMI కి బదులుగా CHARMEE అని రాసుకుంటుందిట. అంటే రెండు ఇ లు జోడిస్తుందన్నమాట. మీడియా వాళ్లు కూడా ఇలాగే రాయాలని రిక్వెస్టు చేస్తోందిట. ఈ స్పెల్లింగ్ మార్పు ఆమె కెరీర్‌కి బూస్టునిస్తుందా?**

''అయినా రోట్లో తల పెట్టి రోకలి పోటుకి భయపడినట్లు తీరా పెళ్ళి కుదిరిపోయాక ఇప్పుడీ మీమాంసలన్నీ ఎందుకూ?''

'హు...నీ నుంచి ఇంతకన్నా గొప్ప సమాధానాన్నాశించడం నాదే పొరపాటు' అంటూ మనసులోనే విసుక్కున్నాడు రామకృష్ణ తండ్రి మాటలకి.

* * *

నీలాంబరి, రామకృష్ణల పెళ్ళి జరిగిపోయింది.

పల్లెటూళ్ళో, తాటాకు పందిళ్ళ క్రింద రాముల వారి గుళ్ళో వైభవంగా జరిగింది.

వాళ్ళిద్దరి జంటా చూసే వాళ్ళందరికీ కన్నుల పంటగా వుంది.

పెళ్ళి కుదిరిన ద్దగర నుంచీ రామకృష్ణ అనుభవిస్తున్న టెన్షనంతా మాయమైపోయి దాని స్థానంలో ఆనందం, ఆహ్లాదం చోటు చేసుకున్నాయి, నాలుగు రోజుల్లోనే నీలాంబరి ప్రవర్తనవల్ల.

ఆ నాలుగు రోజుల్లోనే వాళ్ళిద్దరూ ఒకరికొకరు ఊహించలేనంతగా దగ్గరయ్యారు.

రామకృష్ణకి నీలాంబరి కొత్త మనిషిలా అనిపించడం లేదు.

ఎన్నో యేళ్ళ నుంచీ పరిచయమున్నట్లుగా వుంది.

దీనికంతటికీ కారణం నీలాంబరే!

పెళ్ళైన రెండు రోజుల్లోనే అతని అభిరుచులేమిటో, అలవాట్లేమిటో కనిపెట్టగలిగింది. తను కూడా వాటికనుగుణంగా నడుచుకోవడం మొదలుపెట్టింది.

అతని మాటల వల్ల జీవితంలో అతని ఆశయం, కలలు ఏమిటో తెలుసుకోగలిగింది. వాటి గురించి అతన్ని ప్రోత్సహిస్తూ మాట్లాడుతోంది.

ఒక్కమాటలో చెప్పాలంటే నీలాంబరి ప్రవర్తనతో రామకృష్ణ ఉక్కిరిబిక్కిరి అయిపోతున్నాడు.

దానికితోడుగా పరువం చేసే అల్లరి, కొత్త సుఖాలని తెలుసుకొంటున్న శరీరం...

జీవితం నవమోహన రాగంలా అనిపించసాగింది.

రామకృష్ణ చేయి పట్టుకుని అతని వెంట అతని ఊరికి వెళ్తున్నప్పుడు మాత్రం భోరుమంది నీలాంబరి ఒక్కసారిగా.

రామకృష్ణ నీరుకారిపోయాడు.

''పోనీ నువ్విక్కడే వుండు..నేను వెళ్ళిపోతాలే'' అన్నాడు గాబరాగా.

అందరూ నవ్వారతని మాటలకి.

కారులో వెళ్తుంటే దారిపొడవునా ఆమె మూడ్‌ని మార్చడానికి నానా తంటాలూ పడ్డాడు రామకృష్ణ.

అతని ప్రయత్నాలే ఫలించాయో...ఆమే సర్దుకుందో..ఊరు చేరుకునేసరికి మామూలు మనిషైపోయింది నీలాంబరి.

రామకృష్ణ హాయిగా ఊపిరి పీల్చుకున్నాడు.

మోహనరాగం మళ్ళీ మొదలయింది.

కొత్త సంసారం..కొత్త రుచులు.

రోజులెలా గడుస్తున్నాయో తెలియడం లేదు.

ఇంత సంతోషంగా వున్నా రామకృష్ణ మనసులో ముల్లులా ఏదో అసంతృప్తి తొలుస్తూనే వుంది.

ఈ ఆనందం వెనుక తన కృషి ఏమీ లేదు. అంతా నీలాంబరి గొప్పతనమే. ఆమెని వివాహం చేసుకోవడం తన అదృష్టం. అంతే!

* * *

ఆఫీస్ నుంచి ఇంటికి రావడంతోనే వంటింట్లో వున్న నీలాంబరి ద్దగరకెళ్ళి ఆమెని వెనుక నుంచి హత్తుకున్నాడు రామకృష్ణ.

''కాఫీ తాగుతారా?'' అడిగింది నీలాంబరి.

''అధరామృతం కావాలి'' ఆమె మెడ ఒంపులో ముద్దుపెట్టుకుంటూ అన్నాడు.

అతని చేతులు ఆమె నడుమ్మీద మెత్తగా జారిపోతున్నాయి.

ఆమె నలాగే పట్టుకుని తన వైపు తిప్పుకున్నాడు.

గాలి కూడా చొరబడనంత బలంగా ఆమెని తనకేసి హత్తుకున్నాడు.

ఆమె శరీరంలోంచి తన శరీరంలోకేదో విద్యుత్ ప్రవహిస్తున్నట్లుగా వుంది.

ముందుకు కొంచెం ఒంగి, తడిగా మెరుస్తున్న ఆమె అధరాలను అందుకున్నాడు.

ఆమె శరీరం తాలూకు మెత్తదనాన్ని చూసి సిగ్గుపడుతున్న షిఫాన్ చీరకి విముక్తి ప్రసాదించాలని చేతులని కొంచెం ముందుకు జరపబోతూ..

అప్పుడు గ్రహించాడతను. ఆమె ఎందుకో అంత ఉత్సాహంగా లేదన్న సంగతిని.

''ఎందుకలా వున్నావు?'' అడిగాడు.

''మనసు బాగోలేదండీ..ఇవాళ మా కళ్యాణి పుట్టినరోజు'' అంది.

''కళ్యాణెవరు?'' అడిగాడు రామకృష్ణ.

''నా చిన్ననాటి స్నేహితురాలు''

''స్నేహితురాలి పుట్టిన రోజయితే దిగులు పడడం దేనికీ..ఫోన్ చేసి (గ్రీటింగ్స్) చెబ్దామా?'' అన్నాడు సెల్‌ఫోన్ తీస్తూ.

''అది చనిపోయి రెండేళ్ళవుతుంది.'' నెమ్మదిగా చెప్పింది నీలాంబరి, దిగులు ధ్వనిస్తున్న కంఠంతో.

''సారీ..'' అన్నాడు రామకృష్ణ.

''నేనే మీకు సారీ చెప్పాలి... అనవసరంగా నా ఆలోచనలతో మీ మూడ్ పాడు చేసాను'' గిల్టీగా అంది, చల్లారిపోయిన అతని ఉత్సాహాన్ని గమనించి.

''ఛ..ఛ..అదేం లేదు. త్వరగా రెడీ అవు. బయటకెళ్దాం'' అన్నాడు.

ఇద్దరూ ఊరి చివర్న వున్న అనాధాశ్రమానికి వెళ్ళి, అక్కడి పిల్లలకి కళ్యాణి పేరుతో పళ్ళు, తినుబండారాలు పంచి, కాసేపక్కడే గడిపి ఇంటికి వచ్చారు.

ఇంటికి వచ్చేసరికి నీలాంబరి మామూలు మనిషై పోయింది.

అతని ముద్దు ముచ్చట్లని వడ్డీతో సహా తీర్చేసిందా రాత్రి.

★ ★ ★

నీలాంబరిని చూస్తుంటే ఎంతో ఆశ్చర్యంగానూ, ఆనందంగానూ వుంటుంది రామకృష్ణకి. తన మనసులో ఏముందో తను చెప్పకుండానే గ్రహించేసి తనకనుకూలంగా నడుచుకుంటుంది.

రోజులు గడుస్తున్న కొద్దీ ఆమె దగ్గర చనువు, హక్కూ మరింత పెరిగాయి.

''మనకప్పుడే పిల్లలు వద్దు''

''త్వరలోనే నువ్వు కూడా ఉద్యోగంలో చేరాలి'' ఇలా తన అభిప్రాయాలన్నింటినీ తన మానాన తను చెప్పుకుంటూ పోతున్నాడు.

దేనికీ కాదనీ, లేదనీ ఎదురు చెప్పలేదు నీలాంబరి.

ప్రతి మగాడూ తన భార్య ఎలా వుండాలని కోరుకుంటాడో అలా వుండి తనని మెప్పిస్తోందామె.

ఇది తరతరాల సంస్కృతి నుంచి ఆమె అలవర్చుకున్న సంస్కారం.

కానీ భర్త అనేవాడు ఎలా వుండాలో ఏ సంస్కృతీ, సాంప్రదాయం మనకి వివరించలేదు. తను నీలాంబరిని సంతోష పెట్టగలుగుతున్నాడా? ఈ ఆలోచనతో మళ్ళీ అసంతృప్తి ఆవరించింది రామకృష్ణని.

'పోనీ..ఆ విషయం నీలాంబరినే అడిగితే పోలా?' అనుకున్నాడు చివరికి.

★ ★ ★

అనాచ్ఛాదితంగా వున్న తన గుండెలమీద తలపెట్టుకుని పడుకుని రామకృష్ణ అడిగిన ప్రశ్నకి చిన్నగా నవ్వింది నీలాంబరి.

అతని జుట్టు నిమురుతూ చెప్పింది.

''శాస్త్రకారులంతా పురుషులు కనుక భార్యగా స్త్రీలు ఎలా వుండాలో రకరకాలుగా చెప్పారు. ప్రచారం చేసారు. కానీ వాళ్ళా అవకాశం స్త్రీకి ఇవ్వలేదు. ఇచ్చివుంటే అన్ని మాటలక్కరలేదు. భర్త అనేవాడు ఎలా వుండాలో ఒక్క మాటలో చెప్పి వుండేది.''

''ఎలా?'' అడిగాడు రామకృష్ణ ఉత్సుకతగా.

''మీలా!''

''జోకులు కాదు. సీరియస్‌గా అడుగుతున్నాను'' అన్నాడు రామకృష్ణ.

''నేనూ సీరియస్‌గానే చెబుతున్నాను. దాంపత్యం అనేది జీవితకాల పుస్నేహం. అటువంటి దాంపత్యంలో పురుషుడు స్త్రీకోసం ఏ త్యాగమూ చెయ్యనక్కర్లేదు. కేవలం ఒక మంచి స్నేహితుడిగా జీవితాంతం ఉండగలిగితే చాలు. ఆమె ఆనందంతో ఉప్పొంగిపోతుంది. అతనికి జీవితాంతం దాసిగా వుండడానికి కూడా వెనుకాడదు. ఇదే స్త్రీసూక్తం అనుకోండి'' అతని తలని తన గుండెలకేసి మరింత గట్టిగా హత్తుకుంటూ చెప్పిందామె.

మబ్బులు విడిపోయినట్లుగా వుంది రామకృష్ణకి. నీలాంబరి మీద ఇష్టమూ, గౌరవమూ మరింత పెరిగాయి.

బాహ్య సౌందర్యాన్ని మించిన ఈ అంతర్ సౌందర్యాన్ని స్త్రీలలో ప్రతీ మగాడూ గుర్తించగలిగితే ఎంత బాగుండును?

నీలాంబరి చెప్పిన రహస్యాన్ని గట్టిగా అరిచి మగాళ్ళందరికీ చెప్పాలనిపించిందతనికి.

☆

## తల్లయిన సొనాలీ

**తెలుగులో దాదాపు నంబర్ వన్ హీరోయిన్ అనిపించుకున్న బాలీవుడ్ భామ సొనాలీ బెంద్రే ఆమధ్య పెళ్లిచేసుకున్న సంగతి తెలిసిందే కదా! ఇటీవలే ఆమె ఓ మగబిడ్డకి జన్మనిచ్చింది. ప్రెగ్నెన్సీ కారణంగా చాలా కాలంగా సినిమాలకి దూరంగా వుంటూ వస్తున్న సొనాలీ మరికొన్ని రోజుల్లో తిరిగి సినిమాల్లో నటించే అవకాశాలున్నాయని ఆమె సన్నిహితులు అంటున్నారు. మళ్లీ తెలుగులో కూడా నటిస్తుందేమో!**

